అమృత్‌కిరణ్ కథలపోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ (250/-)

# తిరిగి వచ్చిన వసంతం

ఏ. భారతీశర్మ

ఆ రోజు శానిటోరియం అంతా విషాదాన్ని అలముకున్నట్లుగా ఉంది. చెట్ల ఆకుల మీది మంచు బిందువులు ఒక్కొక్కటి పచ్చికమీద రాలుతున్నయ్! దూరాన చర్చిగంటలు విషాదాన్ని గానం చేస్తున్నట్లుగా వినపడుతున్నయ్. కరుణాకరం ఆ వార్డులోని రూమ్ నంబర్ త్రీలోకి వెళ్ళారు.

బెడ్‌మీద నిస్త్రాణగా పడిఉన్న మీనాక్షి కరుణాకరం అలికిడివిని మెల్లగాలేచి దిండుకు అనుకుని కూర్చుంటూ ఆయన వెనక మరొకరి కోసం ఆత్రంగా చూసింది. కరుణాకరంకి తెలుసు ఆమె తన భర్త కోసం ఎదురు చూస్తోందని.



మంచానికి దగ్గరగా ఉన్న స్టూలు కాస్త దూరంగా జరుపుకుని కూర్చుంటూ "అమ్మా మీనాక్షీ, ఆరోగ్యం ఎలా ఉందీ? మందులు సరిగా వాడుతున్నావా? మునుపొచ్చినప్పుడు ఆహారం సరిగా తీసుకోవటం లేదని సిస్టరమ్మ చెప్పింది. అలాచేస్తే ఎలాచెప్పు? త్వరగా నయంచేసుకుని ఇంటికి తిరిగిరావాలి కాని." అన్నారు.

జవాబుగా మీనాక్షి పేలవంగా నవ్వింది.

"మధుసూదనం రాలేదని బాధపడుతున్నావా? వాడికెప్పుడూ టూర్లు తిరిగే ఉద్యోగమే నాయె. మీ అత్తగారంటావా కీళ్ళవాతంతో అవస్థ పడుతుండె. మీ మామగారికి చదరంగం ధ్యాసేనాయె. నీకు తెలియందేముందిలే. వండివార్చిపెట్టే కోడలు లేదని, ఇంట్లో దీపం పెట్టేందుకు వంశాంకురం అన్నా లేకపోయే అని వాళ్ళ బాధ."

మీనాక్షి హృదయం చెక్కలైంది.

"అవును బాబాయ్ నేను మాత్రం ఈ జబ్బుని రమ్మన్నానా? వంశాకురాన్ని అందియ్యనన్నానా? ఇన్నాళ్ళు బాధపెట్టింది చాలక ఇంకా ఈ జబ్బు మనిషిని కూడా కాల్చుకు తింటారా బాబాయ్?"

మీనాక్షి మాటలకు కరుణాకరం గతుక్కుమన్నారు. ఈ మాటకే ఇంత బాధపడుతోంది తను తెచ్చిన ఆ వార్తవిని ఎంత గొడవ చేస్తుందో ఏమో? అయినా చల్లకొచ్చి ముంత దాచటం ఎందుకు అనుకుని:

"అమ్మా మీనాక్షీ, వాడి మేనమామ నవటం మూలాన నీకీ మాట చెప్పాలిసొచ్చిందమ్మా. వాళ్ళు చెప్పి పంపారు నీ అంగీకారం కోసం." అన్నారు.

మీనాక్షి తన నిస్తేజమైన కళ్ళు మరీ వెడల్పు చేసి కుతూహలంగా చూసింది అయన వంక.

ఆయన కాస్త తటపటాయిస్తూ "మీ ఆయనకు మళ్ళీ పెళ్ళి చెయ్యాలనుకుంటున్నారమ్మా. నీ జబ్బు సంగతేమో ఇలా ఉండే! ఒక పిల్లాపీచూ లేక పోయేనని వాళ్ళ బాధ."

మీనాక్షి శిలలా అలా రెప్పవేయకుండా అతణ్ణే చూస్తూ కూర్చుంది. ఆ మాటతో ఏడ్చి నానా యాగీ చేస్తుందనుకున్న కరుణాకరం శ్రమతప్పి తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు.

ఎండిపోయిన ఆ చెక్కిళ్ళు, లోతుకుపోయిన ఆ కళ్ళు, ప్రేతాన్ని తల పింపచేసే మీనాక్షి ఆకారాన్ని చూసి ఆయనకు క్షణం జాలి వేసింది.

"అమ్మా మీనాక్షీ!" పిలిచి చూశారు.

మీనాక్షిలో కాస్త చలనం వచ్చింది.

"బాబాయ్ వారే చేసుకుంటానన్నారా?"

"అవునమ్మా వాడొద్దంటే ఎవరికేం పని? వాడిష్ట ప్రకారమే నీ అనుమతి కోసం వచ్చాను?"

"అంతా నిర్ణయించుకుని నా అనుమతి కోసం వచ్చారా? నా అనుమతితో మీకేం పనిలే! ఆ భగవంతుడే నిర్దయుడైనప్పుడు ఎవరేం చేస్తారు? ఆ వచ్చే ఆమెకు జబ్బులూ గట్రారావా? పిల్లాపీచూ కలుగుతారని నమ్మకం ఏమిటి?" అంది మీనాక్షి

అదేదో శాపంలా భయపడుతూ "రామ రామ అలా అనకమ్మా." అని వెళ్ళటానికి లేస్తూ...

"నీకు ఎప్పుడూ అన్యాయం జరగనీయం మీనాక్షీ. నీకుండే స్థానం నీకుంటుంది." అంటూ జేబులో నుండి నోట్లు తీసి టేబుల్ మీద పెడుతూ...

"వాళ్ళు నీకోసం పంపారు." అన్నారు.

మీనాక్షికి పౌరుషం పొంగు కొచ్చింది.

"వద్దు బాబాయ్ వద్దు ఒక్క పైసాకూడా వద్దు తీసుకెళ్ళండి. లేకపోతే వాటిని చింపేస్తాను" అంది నిటారుగా కూర్చుంటూ.

కరుణాకరం ఒక్కసారిగా భయపడిపోయారు. ట్రెయిన్‌కి టైమైపోయిందంటూ వడివడిగా వెళ్ళిపోయారు.

మీనాక్షి మంచం దిగి వాటిని కసిదీరా చింపిపోగులు పెట్టింది. బెడ్‌మీద పడి కరువుతీరా ఏడ్చింది.

ఆ శానిటోరియం, ఆ మందుల వాసన మీనాక్షికి చాలా జుగుప్సగా ఉంది. రెక్కలుంటే తను ఎగిరిపోయేది. కాని పట్టుమని పదిగజాలు నడవలేని తను ఎటుపోతుంది?

మోకాళ్ళమీద తలపెట్టి ఆలోచిస్తూ కూర్చున్న మీనాక్షిని "మేడమ్, మీతో మాట్లాడవచ్చా" అని పలకరించాడో వ్యక్తి.

మీనాక్షి ముఖం పైకెత్తి ప్రశ్నార్థకంగా చూసిందతన్ని.

"నా పేరు జాన్ మార్టిన్. నేనూ మీలాంటి పేషెంటునే" అంటూ కాస్త దూరంలో మీనాక్షి అనుమతి లేకుండానే ఆ లాన్‌లో కూర్చున్నాడు.


మౌనంగా ఉన్న మీనాక్షితో "చూడండీ మీ పేరు తెలీదు! మీరెప్పుడూ ఎందుకలా దిగులుగా ఉంటారు." అన్నాడు.

మీనాక్షికి ఫక్కున నవ్వొచ్చింది.

"భలేవారే జబ్బులో ఉన్నవాళ్ళు సంతోషంతో కేరింతలు కొడుతుంటారా?" అంది.

"అదికాదండీ! దిగులుతో ఉంటే ఈ జబ్బు నయం కాదని డాక్టర్లు మనని హెచ్చరిస్తారు కదా."

ఆ విధంగా జాన్‌తో మీనాక్షికి పరిచయం అయింది. ఆయన పరిచయం ఆమెకో పెన్నిధి




కోగంటి విజయలక్ష్మి, ప్లాట్ నం:30, పాండురంగపురం, విశాఖపట్నం - 530 003.

# పరిచయం



పేరు : భారతీ శర్మ
భర్తపేరు : దేవశర్మ
జన్మస్థలం : గుడివాడ
ప్రస్తుత నివాసం: వేల్పూర్ (నిజామాబాద్ జిల్లా)

నేను సామాన్య గృహిణిని. పెద్ద డిగ్రీలు లేవు. రవీంద్రుని భావుకత, టాల్‌స్టాయ్ లోకానుభవం, నేర్చుకున్నాను.

జీవితపు పుటలు తిరగతోడినపుడు హృదయం స్పందించినపుడు కథలూ, కవితలూ రాస్తుంటాను.

-భారతీ శర్మ

వైఫాఫ్: వి.దేవశర్మ
వేల్పూర్ - 503 311
నిజామాబాద్ - జిల్లా.

దొరికినట్లుగా ఉంది. ఓపిక ఉన్నప్పుడల్లా అలా లాన్‌లో వచ్చి కూర్చునేది.

ఓ రోజు జాన్ అన్నాడు. "మీ దగ్గరకెవరూ రారెందుకనీ! మీరేమీ అనుకోనంటే మీగురించి తెలుసు కోవచ్చా?"

ఆ మాటతో మీనాక్షికి దుఃఖం పెల్లు బికింది. జాన్ తనలా అడగవలసింది కాదని బాధ పడ్డాడు.

చాలాసేపు మీనాక్షీ జాన్ మౌనంగా ఉండిపోయారు. తన గురించి మీనాక్షి అంతా చెప్పింది. తనభర్త, అత్తగారి అనాదరణా. తనకి పిల్లలు కలగక పోగా పైగా ఈ జబ్బు! తను పోకముందే భర్త మళ్ళీ పెళ్ళి. ఒకవేళ తన జబ్బు నయమైనా వాళ్ళ దగ్గరకు వెళ్ళాలని లేదనీ, కాని ఈ ప్రపంచంలో ఏ డిగ్రీల్లేకుండా తనెట్లా బ్రతకాలో? అర్థం కావడం లేదనీ అందుకే తనకీ జబ్బు నయం కావాలని లేదనీ ఏదేదో చెప్పింది.

అంతా విన్న జాన్ అన్నాడు: "మీ భర్త దగ్గరకి వెళ్ళకూడదనే అనుకున్నారా?"

"అవును" అంది దృఢంగా మీనాక్షి.

కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడిచాయి.

"మీనాక్షీ, మీరేమీ అనుకోనూ అంటే నేనో మాటడుగుతాను."

ఏమిటన్నట్లు చూసింది.

"మీరు నన్ను పునర్వివాహం చేసుకో గలుగుతారా?" అడిగాడు జాన్.

మీనాక్షి ఆ మాటతో నిరుత్తరయ్యింది. కొద్ది సేపటికి తేరుకుని పెద్దగా నవ్వేసింది.

జాన్ చిన్నబోయి... మీనాక్షినే చూస్తూ ఉండిపోయాడు.

దగ్గు తెర రావటంతో నవ్వాపి కొంచెం ఊపిరిపీల్చుకుంటూ

"జాన్, మీరు భలేవారు. నన్ను ఏం చూసిచేసుకోవాలనుకున్నారు? అందమా? ఆరోగ్య మా? చదువా? పైగా గొడ్రాలిని. భలే జోక్!"

ఆ మాటతో జాన్ తేలిగ్గా ఊపిరి పీల్చు కుంటూ

"నేనలాంటి జోక్ వేస్తానని ఎలా అనుకు న్నారు? పెళ్ళికి మీరు చెప్పిన సర్టిఫికెట్లు చాలా? జబ్బంటారా? ఈ టి.బి ప్రాణాల్ని తీసే జబ్బుకాదు. శ్రద్ధ తీసుకుంటే కొద్ది రోజుల్లో నయమైపోతుంది. నన్ను చూడండీ, నాకీజబ్బంటే ఎవరైనా నమ్ముతారా? అందం అంటారా మన హృదయంతో చూసేదే అందం.

పెద్ద డిగ్రీలు లేకున్నా మీ సంస్కారం నాకు నచ్చింది. పిల్లలు లేకపోవటం నేరం కాదు. ఈ కాయలూ, పూలూలేని రంగు రంగుల క్రోటన్ మొక్కల్ని ఇంత అపురూపంగా ఎందుకు పెంచు తారు? ఇవి మనకు ఎంత ఆహ్లాదాన్ని కలిగిస్తాయి? ప్రకృతిలో పనికి రానిదంటూ ఏదీ లేదు!

ఉబికి వస్తోన్న కన్నీళ్ళు అదిమిపడ్తోన్న మీనాక్షిని చూసి...

"మన్నించండి, మీకు నా మతం..." అడిగాడు.

ఆ మాటకు మీనాక్షి తల అడ్డంగా ఊపుతూ...

"కాదు జాన్, మీ మతం నాకెప్పుడూ అడ్డురాదు. నాది మానవ మతం! నా కన్నీళ్ళు దుఃఖాశ్రువులు కాదు. ఆనందాశ్రువులు."

జాన్ చిన్ని చిన్ని కళ్ళల్లో నక్షత్రాల తళుకు.

మీనాక్షీ నా గురించి మీకు చెప్పాలి." మీనాక్షి కుతూహలంగా చూసింది జాన్‌వేపు.

"నేను డాక్టర్‌నని మీకు తెలుసుకదా?"

మీనాక్షి అవునని తల ఊపింది.

"నేను ఎమ్.బి.బి.యస్ చదివేరోజుల్లో ప్రసూన అనే హిందూ అమ్మాయిని ప్రేమించాను. సాయంత్రాలు బీచ్‌లోనో ఎక్కడోక్కడ కలు సుకుని గంటలు గంటలు సమయం గడిపేవాళ్ళం. చివరకు ఆమె తన తండ్రి కుదిర్చిన ఫారిన్ రిటర్న్‌డ్ డాక్టర్‌ని పెళ్ళి చేసుకుని వెళ్ళిపోయింది.

పెళ్ళికి ముందు నాకు ఏడుస్తూ చెప్పింది. వాళ్ళకు నామతం అడ్డు వచ్చిందట. తనకో పెళ్ళి కాబోయే చెల్లెలుందట. తమ పరువూ, ప్రతిష్టా ఇవన్నీ చెప్పి అంది 'ప్రేమ గుడ్డిదంటారు. నేనివేవీ ఆలో చించలేదు. నిన్ను నా హృదయంలో పదిలంగా ఉంచుకుంటాను. నీవు నన్ను అర్థం చేసుకో" అంది.

హిందూ పురాణాలూ ఇంతో అంతో తెలిసిన నాకు తన ప్రియుడు అల్పాయుష్కుడని తెలిసి కూడా అందరూ వద్దంటున్నా వినక సత్యవంతుణ్ణే పెళ్ళి చేసుకున్న సావిత్రికీ, ప్రసూనకూ పోలికేదీ!

ఆ సంఘటన నుండి తేరుకోలేక పోయాను. నాన్న మిగిల్చిపోయిన డబ్బు, ఫ్రెండ్సుతో డ్రింక్స్ లాంటి అలవాట్లు నన్నీ జబ్బుకి గురిచేశాయ్. నన్ను ప్రేమగా చూసే ప్రొఫెసర్ రాజశేఖరంగారు నన్ను పిలిచి 'ఇది ఒక బాధ్యతాయుతుడైన డాక్టర్ చేయవలసిన పనికాదు, మానవసేవచేసి నీ వృత్తి ధర్మాన్ని నెరవేర్చు, ప్రేమా, పెళ్ళీ ఇవి జీవితంలో ఒక భాగం మాత్రమే" అని సున్నితంగా మందలించి ఈ శానిటోరియంలో చేర్చారు.

ఆయన చెప్పినట్లు బీదలకీ, ఆర్తులకీ సేవచేసి నా వృత్తికి న్యాయం చేయాలని వైద్యసౌకర్యం లేని చోట ఆసుపత్రి తెరవాలని ఉంది. అందుకే మీరు నాకు తోడుగా ఉంటారని..."

మీనాక్షి కళ్ళు అశ్రువులతో నిండినయ్.

### ఇండోనేషియాలో అలీఫ్‌లైలా

భారత దూరదర్శన్‌లో సంచలనం సృష్టిస్తోన్న 'అలీఫ్‌లైలా' ఇండో భాషలో అనువదింపబడి జకార్తాలో రాంపంజాబీ వారి పి.టి.పార్కిట్ ఫిల్మ్ వారి 'మల్టీవిజన్' ద్వారా ప్రసారం చేయడానికి సన్నాహాలు పూర్తయ్యాయి. ఈ సీరియల్‌ను మరో 15 విదేశీ భాషలలో కూడా అనువదింపచేయ రంగం సిద్ధమైంది. 104 ఎపిసోడ్లు ఉన్న ఈ మెగా సీరియల్‌ను 'రామాయణ్' నిర్మాత రామానందసాగర్ రూపొం దించారు.

-మధుర.

---

ఆ మసక కళ్ళతో జాన్‌ని చూసింది. ఆ చిన్ని కళ్ళల్లో ఎంతో మెరుపు!

శరీరం దృఢమైంది కాకున్నా దృఢమైన మనసున్న జాన్ ఎంతో అందంగా... దేవుళ్ళా కనిపిస్తు న్నాడు. అప్రయత్నంగా జాన్ చేతుల్ని తీసుకుని కళ్ళ కద్దుకుంది.

జాన్ డిశ్చార్జయి వెళ్ళేప్పుడు దిగులుగా ఉన్న మీనాక్షితో చెప్పాడు...

"నీవు బెంగపెట్టుకోవద్దు. నేను వారం వారం వస్తుంటా. నీవు త్వరగా కోలుకోవాలి. నీవు వస్తేనే మన హాస్పిటల్ ప్రారంభోత్సవం."

మీనాక్షి కళ్ళు తుడుచుకుని జాన్ హృద యానికి తల ఆన్చి నిశ్శబ్దంగా ఉండిపోయింది.

జాన్ ఆప్యాయంగా తలనిమిరి వీడ్కోలు తీసుకున్నాడు.

ఋతుచక్రంలో మరో ఆకు ముందుకు నడిచింది. శిశిరం వెళ్ళి వసంతానికి నాందిగా చెట్లు చిగిర్చి ప్రకృతంతా హరితాన్ని పులుముకుంది. ఎర్రని పూల గొడుగులో వసంతానికి స్వాగతం పలుకు తోంది. ఎటుచూసినా గుల్‌మొహర్, ఆ చెట్లు నీలి ఆకాశంలో తెల్లని కొంగల బారులు రెక్కలు చాచుకుని తోరణాల్లా పయనిస్తుంటే చూడడానికి ఎంతో ఆహ్లాదంగా ఉంది.

గుంపులు గుంపులుగా ఎగిరే చెరుకు పిట్టల్ని చూస్తూ తన్మయత్వం పొందుతోంది మీనాక్షి. ప్రకృతిలో ప్రతీదీ తనకు అందంగానే ఉండిప్పుడు.

అద్దంలో తన ప్రతిబింబం తనే గుర్తుపట్ట లేనంతగా మారిపోయింది. తన చెక్కిళ్ళల్లో గులాబీ రంగు! తను ఇంత అందంగా ఉంటుందా!

తనని కొద్ది రోజుల్లో డిశ్చార్జి చేస్తారు. ఆ ఆనందంలో తలమునకలవుతోంది. జాన్ క్రొత్తగా తెచ్చిన మేగ్జయిన్స్ బెడ్‌మీద కూర్చుని చూస్తున్నమీనాక్షి డోర్‌వద్ద అలికిడి విని తలెత్తి చూసి ఒక నిముషం చలనం లేకుండా ఉండి పోయింది.

మీనాక్షిని చూసిన కరుణాకరంగారు మాత్రం 'కలయోవైష్ణవ మాయయో' అన్నట్లుగా కాసేపు చూసి రానినవ్వు తెచ్చుకుంటూ స్టూలు జరుపుకుని కూర్చుని...

"సంతోషమమ్మా మీనాక్షీ! నీవు ఇంత త్వరగా కోలుకోవటం నిజంగా ఆ భగవంతుని దయ."

మీనాక్షి తేరుకుని సరిగా కూర్చుంటూ "అవును బాబాయ్ ఆ భగవంతుని దయే" అంది.

కొద్ది క్షణాల మౌనం తరువాత కరుణా కరంగారు అన్నారు. "మధుసూదనం బదిలీఅయి కొత్తపెళ్ళాంతో వెళ్ళిపోయాడు. మీ అత్తా మామలు నీకోసం ఎదురు చూస్తున్నారు. వాళ్ళకి నీవేదిక్కు. ఆ ఇల్లూ, అదీ అంతా నీదే. నీదే పెత్తనం. వాళ్ళకి మాత్రం ఎవరున్నారు చెప్పు?"

మీనాక్షి మనస్సులోని జుగుప్సని దాచు కుంటూ... "మా అత్త మామలకి పరిచారికల్ని పెట్టు కుని చేయించుకునే స్థోమత ఉంది. నేను నా కాబో యే భర్తతో దీనులకీ, దరిద్రులకీ సేవచేయాలను కుంటున్నాను బాబాయ్."

ఆ మాటలు ముసలాయన చెవులకి ఎక్కినట్లు లేవు. కాసేపు తనువింది పొరపాటేమోనని కూడా అనుకున్నాడు.

మీనాక్షి వేపు సంశయంగా చూసి "ఏమి టమ్మా నీ వంటోంది?" అన్నారు.

"అవును బాబాయ్ నేను పునర్వివాహం చేసు కుంటున్నాను. నా కాబోయే భర్త జాన్ మార్టిన్."

ఈసారి కరుణాకరంగారు నిజంగానే అవాక్కయ్యారు. మీనాక్షి వంక తీక్షణంగా చూస్తూ "నీవు ఓ కిరస్తానీ వాణ్ణా చేసుకునేది?"

సమాధానంగా నవ్వుతూ "ఆ కిరస్తానీ వాణ్ణే. మంచి మనసున్నవాణ్ణి" అంది.

"ఛీ ఛీ రామ రామ. కులం, మతం, శాస్త్రాలు వట్టిగా పుట్టలేదు."

"అవును బాబాయ్, నాలాటి వారికోసమే మీలాటి వారు వ్రాసిన పుక్కిటి పురాణాలు పుట్టి నయ్. మీరు మన మత గ్రంథాల్ని సరిగా అధ్యయనం చేశారా బాబాయ్?

సప్త సముద్రాలు దాటిన మనమతం అమృత వాహినిలా విదేశాలలో విస్తరించిన కీర్తి మీరు విన్నారా? మత ఔన్నత్యాన్ని ఇనప చట్రాల్లో బిగించి కుంచింపచేసే మీలాటి వారికేమి తెలుస్తుం దిలే మనమతంలోని గొప్పతనం!

అన్ని మతాల కలయికే ఈ సాగరసంగ- మం. సత్యమూ, మానవత్వమే ఈ మతాలసారం."

'పాషండి, వితండవాది' గొణుక్కుంటూ లోలోపలే పళ్ళు నూరుకుంటూ

"ఈ కబురు మీ అత్తమామల కెలా చెప్పాలీ" అన్నారు కోపంగా.

మీనాక్షి మంచంమీద నుండి లేచి మేగ్జయిన్స్ అన్నీ పొత్తుపెడుతూ నిదానంగా అంది. "ఆనాడు మీరు నాకా కబురు ఎలా అందచేశారో ఈనాడు ఈ కబురూ అలాగే అందచేస్తారనుకుంటాను బాబాయ్."

మరో నిముషం తర్వాత "మీకు ట్రైన్‌కి టైమవ్వుతుందనుకుంటాను." గుర్తు చేసింది.

కరుణాకరం ముఖం మరికాస్త మాడి పోయి కండువా గట్టిగా దులిపి భుజం మీద వేసుకుని లేచాడు.

"పాపాత్ముర్రాలు, చెడిపోయింది." అస్పష్టంగా గొణుక్కుంటూ వడి వడిగా వెళ్ళిపోయే ఆ వృద్ధుణ్ణే చూస్తూ చిన్నగా నవ్వుకుంది కాబోయే మిసెస్ జాన్ మార్టిన్. ★